క్లుప్తంగా

సబితారెడ్డికి మరాఠ సంఘం మద్దతు



కార్తీక్ రెడ్డికి మద్దతు తెలుపుతున్న మరాఠ సంఘం ప్రతినిధులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాం కాలనీలో నివాసం ఉంటున్న మరాఠ సంఘం ప్రజలు మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతు ప్రకటించారు. శ్రీ ఛత్రపతి శివాజీ మరాఠ సంస్కృతి ట్రస్ట్, తెలంగాణ మరాఠ మండల్ ఆధ్వర్యంలో స్థానిక సంఘ భవనంలో ఆదివారం దసరా–దీపావళి మిలాప్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

తుక్కుగూడ: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జల్లాల లక్ష్మయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో సబితారెడ్డి గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆపార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

342 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్

ఇబ్రహీంపట్నం: పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఆదివారం 342 మంది వేసినట్లు ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు. శేరిగూడలోని శ్రీ ఇందు కళాశాల ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఇతర పోలింగ్ సిబ్బంది 257 మంది, ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో పోలీస్ శాఖకు చెందిన 85 మంది ఓటు హక్కును ఉపయోగించుకున్నట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేసేందుకు సోమవారం కూడా అవకాశం ఉందని ఆర్వో తెలిపారు.



దిల్‌సుఖ్‌నగర్: ఎన్టీఆర్‌నగర్‌లో రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి



దిల్‌సుఖ్‌నగర్: సబితారెడ్డి రోడ్ షోలో పాల్గొన్న స్థానికులు



మహేశ్వరం: లేమూర్‌లో కురుమ సంఘం నేతలతో క్యామ మల్లేశ్

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం

- మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు గుబులు
- మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి సబితారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం సాధ్యమని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆర్‌కేపురం డివిజన్‌లోని ఎన్టీఆర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్‌కేపురం డివిజన్‌లో దాదాపు 800 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించామన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలలో గుబులు మొదలైందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్‌కు మరొకసారి అవకాశం ఇవ్వాలన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400కే గ్యాస్ అందిస్తారన్నారు. రూ.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు రూ.5 వేలు, రూ.నాలుగు వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ రూ.6 వేల వరకు పెంచబోతున్నమన్నారు. మహిళలకు ప్రతి నెలా సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3 వేలు అందిస్తామని, 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కలిస్తామన్నారు. మహేశ్వరంలో



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ఆసరా పెన్షన్లు రూ.576 కోట్లు, కల్యాణలక్ష్మి కింద రూ.108 కోట్లు, షాదీముబారక్ పథకంతో రూ.51 కోట్లు, ముఖ్యమంత్రి సహాయనిధితో రూ.15 కోట్ల సహాయం చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు నగేష్, సాజిద్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సునీతారెడ్డి, ఊర్మిళారెడ్డి, వెంకటేష్‌గౌడ్, శేఖర్, శ్రీనివాస్, లింగస్వామి గౌడ్, శ్రీనివాస్, వాజిద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కురుమలు బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలి

మహేశ్వరం: కురుమలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కురుమ సంఘం నాయకుడు క్యామ మల్లేశ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని లేమూర్‌లో కురుమలతో సమావేశం నిర్వహించి సబితారెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొల్ల, కురుమల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందన్నారు. సబితారెడ్డి నియోజకవర్గంలో కురుమ సంఘానికి స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జంగారెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, సర్పంచ్ పరంజ్యోతి, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, యాదగిరి పాల్గొన్నారు.

సబితమ్మను గెలిపించాలని ప్రచారం

హుడాకాంప్లెక్స్: మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డిని గెలిపించాలని కోరుతూ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్ యాదవ్, మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు, మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. 24 గంటలు అందుబాటులో ఉండే నాయకురాలు సబితమ్మకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచారంలో కొండల్‌రెడ్డి, అశోక్, సుధామా తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వండి

- బీజేపీ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం: బీసీ బిడ్డనైన తనకు ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కోరారు. ఆదివారం సిరిగిరిపురం, గంగారం, గంగారం తండా, కావలోని బాయి తండా, ఉప్పుగడ్డ తండా, కొత్త తండా, కేసీ తండా, దయాల్‌గుండు తండా, నాగుల్‌దోన తండా, తుమ్మలూరు, మోహబ్బత్‌నగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరంలో కమలం వికసిస్తుందన్నారు. ఇద్దరు స్థానికేతరులు స్థానికుడైన తనపై పోటీ చేస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. మహేశ్వరం మండలంలోని మన్సాన్‌పల్లి, సర్దార్‌నగర్, మంఖాల్ గ్రామాల్లో నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్స్‌ని స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎంఐఎం కార్యకర్తలకు విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ఇచ్చారన్నారు. మహేశ్వరాన్ని మరో పాతబస్తీగా మార్చేందుకు సబితారెడ్డి కుట్రలు చేస్తుందన్నారు. దళిత బంధు అర్హులకు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి అనుచరులకే ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందకుండా ఆమడ దూరం లోకి నెట్టివేశారన్నారు. సర్పంచులు అప్పు లు చేసి అభివృద్ధి పనులు చేస్తే ఇప్పటి వరకు నిధులు విడుదల చేయడం లేదని, కొందరు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణం చేస్తామన్న సీఎం కేసీఆర్ ఆత్మహత్యల తెలంగాణగా మార్చారన్నారు. మహేశ్వరంలో ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అవినీతి పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు జంగయ్య, చంద్రయ్య గౌడ్, దేశ్యానాయక్, దేవేందర్‌నాయక్, మోహన్ నాయక్, పాండు నాయక్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవ చారి, ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్ సర్పంచులు సురేష్, సువర్ణ నాయకులు శ్రీరాములు యాదవ్, శ్రావణ్, హన్మంత్ నాయక్, భాస్కర్ నాయక్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



గంగారంలో అందెల శ్రీరాములు యాదవ్‌కు గొర్రె పిల్లను బహూకరిస్తున్న నాయకులు

హస్తందే హవా



దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలో ప్రచారం నిర్వహిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి కోరారు. ఆదివారం రామకృష్ణాపురం, సరూర్ నగర్ డివిజన్లలో కేఎల్లార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో అధికారం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉపేందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు గణేష్ నేత, నాయకులు శంకర్, మధుసూదన్ రావు, రవీంద్ర, ఏవీ రావు, శ్రీశైలం, అక్బర్, కల్యాణ్ యాదవ్, నాభి, ఇస్మాయిల్, పింటు, సలీం, అలీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో మార్పు

- బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు ఒక గూటి పక్షులే
- మంత్రి సబితారెడ్డిని చిత్తుగా ఓడించాలి
- కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం: పదేళ్ల పాటు కేసీఆర్‌కు అవకాశం ఇచ్చారు.. ఈసారి మార్పు కావాలి.. అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మహేశ్వరం ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని హర్షగూడ, జాండమ్రి, నాగులదోని తండా, దయాల్‌గుండు తండా, మహేశ్వరం టౌన్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక గూటి పక్షులే అన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్, సీలింగ్, భూదాన్ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా లాక్కొని కార్పొరేట్ సంస్థలకు అమ్ముకుంటుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణం చేసి ఇచ్చింది కాంగ్రెస్సే అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామన్నారు. మహేశ్వరంతో పాటు రాష్ట్రంలో



మహేశ్వరం: హర్షగూడలో మాట్లాడుతున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొంది అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి, హర్షగూడ సర్పంచ్ పాండు నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వర్, సీపీఐ నాయకులు దత్తు నాయక్ నాయకులు యాదయ్య, ప్రవీణ్, కుమార్, లాజర్, కుమార్, బాల్‌రాజ్, సేవ్యా నాయక్, నర్సింహా, శివ, రాజేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



పహాడీషరీఫ్: శ్రీరాం కాలనీ ప్రచారంలో పాల్గొన్న షేక్ జహంగీరుద్దీన్ తదితరులు

కాంగ్రెస్‌లో చేరికలు

కందుకూరు: మండలంలోని జైత్వారం గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్లార్ కుమారుడు అభిషేక్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఓర్సు వెంకటేష్, మండల మీడియా సెల్ అధ్యక్షుడు పి.సిద్దేశ్వర్‌గౌడ్, సీనియర్ నాయకులు చల్లా జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

కేఎల్లార్‌తోనే మహేశ్వరం అభివృద్ధి

పహాడీషరీఫ్: మహేశ్వరం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఎల్లార్‌తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ నాయకుడు షేక్ జహంగీరుద్దీన్ అన్నారు. జల్‌పల్లి, శ్రీరాం కాలనీలలో సోమవారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.

గ్యారెంటీలు అమలు చేస్తాం

తుక్కుగూడ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని టీపీసీసీ కార్యదర్శి గోగికర్ జానకీరామ్ తెలిపారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్లార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



